వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 192 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-

# బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం










## తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం స్టేషను ఘణపురం నియోజకవర్గ ఇన్చార్జి గా నియామకం



**పజా స్వేచ్ఛ హైదరాబాద్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం 2001 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి నాటి పార్టీ ప్రత్యేక తెలంగాణ కోసం మలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు అలాగే కుమ్మర సామాజిక వర్గం నుండి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో అనేక పోరాటాలు ఉద్యమాలు పాదయాత్రలు ర్యాలీలు సైకిల్ యాత్రలో ఉద్యమాలు చేస్తూ కులాన్ని చైతన్య పరుస్తూ కులం సంక్షేమం కొరకు తెలంగాణ కుమ్మర్ల సంఘం జిల్లా నాయకులు ఎన్నికై అనేక పోరాటాలు చేస్తున్న సందర్భంగా..!తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం జనగామ జిల్లా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఇన్చార్జి గా చిలుపురు మండలని కి చెందిన కోయ్యాడ రమేష్ గారిని నియమించడం జరిగిందని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏనుగు తల యాదగిరి తెలియచేసినారు బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా చేస్తున్న పోరాటాలలో భాగంగా చురుకుగా తమ కుల సంఘంలో మరియు బీసీ కుల సంఘాలలో ఉన్న వారిని కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న కొయ్యడ రమేష్ గారిని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని తెలియచేస్తున్నాము ఈ సందర్భంగా కొయ్యడ రమేష్ గారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియోజవర్గ ఇన్చార్జిగా పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ గారికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏనుగు తల యాదగిరి గారికి, తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్ గారికి , తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ గారికి,తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్యగారికి,తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతనకంటి ఆనందం గారికి తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి గారికి ,తెలంగాణ అరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంబీకార్ అశోక్ గారికి, తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ గారికి, తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసమళ్ళ బాలకృష్ణ గారికి,తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్ గారికి,తెలంగాణ గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య గారికి, తెలంగాణ దొమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరె రాములు గారికి, తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు గారికి, దాసరి సంఘం అధ్యక్షులు కాజీపేట వెంకటరామ్ నర్సయ్య గారికి, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కేదారి యాదవ్ గారికి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్యస్వామి గారికి,లీగల్ అడ్వైజర్ ప్రతాపగిరి బిక్షపతి గారికి,గంగపుత్ర సంఘం నాయకులు బర్కం రామ్మోహన్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు..



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 192 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-




## విద్యకు ప్రాధాన్యత పెరిగేనా?

- 15 శాతం నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్
- 7.31 శాతం నిధులతోనే సరిపెట్టిన ప్రభుత్వం
- వచ్చే బడ్జెట్‌లోనైనా హామీ నెరవేరుతుందా..?
- తక్కువ సమయంలో డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీ
- ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్
- సమీకృత గురుకులాలకు సర్కారు శ్రీకారం

హైదరాబాద్

విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నది. విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. -మిగతా 3 లో



## ఢిల్లీలో సంక్షేమం ఆగదు

### నమో భారత్ ప్రారంభించిన అనంతరం సభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ :

నమో భారత్ రైళ్లుగా పేర్కొనే రాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టిఎస్)లో ఢిల్లీ సెక్షన్ కారిడార్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. 13 కిలోమీటర్లు పొడవైన ఈ సెక్షన్ న్యూఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ నుంచి ఉత్తరప్రదేశ్ లోని సాహిబాబాద్ వరకూ నిర్మించారు. నమో భారత్‌ను ప్రారంభించిన తరువాత -మిగతా 3 లో


## రైతు భరోసాపై
# అన్నీ అబద్ధాలే

- ఏడాదిలో రూ.1.30 లక్షల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్
- గ్రామాల్లో కాంగ్రెస్ నేతల్ని నిలదీయండి
- నేడు మండల, జిల్లా స్థాయిల్లో ఆందోళనలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి




హైదరాబాద్

రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) అన్నారు. రైతు భరోసా పేరుతో సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి, ఇప్పుడు సవాలక్ష షరతులతో దాన్ని రూ.12వేలకే పరిమితం చేశారని విమర్శించారు. దీనికి నిరసనగా సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కేడర్‌కు -మిగతా 3 లో



## సివిల్స్ అభ్యర్థులకు
# అండగా ఉంటాం


- సివిల్స్ లో తెలంగాణ వారే ఎక్కువగా ఉండాలి
- ఇప్పుడైతే బీహార్ నుంచి అధిక సంఖ్యలో ఉంటున్నారు
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ఆదుకుంటుంది
- 20 మంది అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం
- ప్రజా భవన్ లో చెక్కులు అందించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో వసతి కూడా కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

సివిల్స్ లో తెలంగాణ వారే ఎక్కువగా ఉండాలి



హైదరాబాద్

రాష్ట్రం నుంచి సివిల్స్‌కు సిద్ధపడుతున్న అభ్యర్థులను ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెయిన్స్‌కు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు రూ.ఒక లక్ష చొప్పున చెక్కులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -మిగతా 3 లో



## ఛత్తీస్‌గఢ్‌లో పేలిన తూటా

- అబూజ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్
- నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి

ఛత్తీస్‌గఢ్

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. అబూజ్‌మడ్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి చెందారు. చనిపోయిన మావోయిస్టుల వద్ద నుంచి పోలీసులు ఏకే-47 వంటి ఆటోమెటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. -మిగతా 3 లో

## నేడు కేటీఆర్ విచారణ
## ఏసీబీ అస్త్రాలు సిద్ధం

హైదరాబాద్

రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో చోటు చేసుకున్న అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ తమ అస్త్రాలు సిద్ధం చేసుకున్నది. ఈ కేసుకు సంబంధించి సోమవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్ మొదటి ప్రధాన నిందితుడిగా, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ రెండో నిందితుడిగా, -మిగతా 3 లో



## 11 నుంచి స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు

హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈనెల 11 నుంచి సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అకడమిక్ క్యాలెండర్‌లో ఈనెల 13 నుంచి 17 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. అయితే ఈనెల 11న రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో అదనంగా రెండు రోజులు సెలవులొచ్చాయి. దీంతో ఈనెల 11 నుంచి 17 వరకు ఏడురోజులపాటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 11 నుంచి 16 వరకు ఆరురోజులపాటు జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెలవులుంటాయి. ఈనెల 18న పాఠశాలలు, 17న జూనియర్ కాలేజీల్లో తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి. -మిగతా 3 లో




## రైతు భరోసా కోసం దరఖాస్తు అవసరం లేదు: భట్టి



హైదరాబాద్

రైతు భరోసాపై సీఎం భట్టీ విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదని భట్టి తెలిపారు. సాగుకు యోగ్యమైన భూమికి రైతు భరోసా ఇస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల్లో కేసీఆర్ ముంచినా సరిదిద్దుకుంటూ పోతున్నామని, రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామన్నారు. భూమి లేని రైతు గురించి ఎప్పుడైనా కేటీఆర్ ఆలోచన చేశారా?.. భూమి లేని రైతుకి మేము రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ వెంచర్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కేటీఆర్ అంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా ఇవ్వమని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

## తమిళనాడు సీఎం కావాలన్నదే నా కోరిక: త్రిష



హైదరాబాద్

రెండు దశాబ్దాలుగా సినీ రంగంలో రాణిస్తున్న హీరోయిన్ త్రిష కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి కావాలన్నదే తన కోరిక అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. సామాజిక సమస్యలపై పోరాటంతో పాటు ప్రజా సేవ చేయాలని ఉందంటూ రాజకీయాలపై తన ఆసక్తిని బయటపెట్టారు. ఈమె వ్యాఖ్యలు సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారాయి. తమిళనాట సినీ స్టార్లు ఎంజీఆర్, జయలలిత సీఎంలుగా పనిచేసిన విషయం తెలిసిందే.

## ఒక్క ఏడాదిలో 55 వేల 143 ఉద్యోగాలు: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

మార్చి 31 లోపల 563 నియామకాలు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదని, తమ ప్రభుత్వం నిబద్ధతతో అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నియామకాలు జరుపుతోందని అన్నారు. ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం స్కీంను సీఎం ప్రారంభించారు. ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నియామకాల సమస్యపైన నడిచిందని, అలాంటి తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఏడాదిలో విజయవంతంగా 55 వేల 143 ఉద్యోగాలు నియమించడం జరిగిందని అన్నారు. మొదటి సంవత్సరంలో ఇన్ని ఉద్యోగాలు నియమించడం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే మొదటి సారి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ లో ఎక్కువ మంది ఎంపిక కావాలనేది తమ లక్ష్యమని, అందుకోసం అభ్యర్థులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని అన్నారు.
వెనుక బడిన బీహార్ రాష్ట్రం నుంచి సివిల్స్ ఉద్యోగులు అధికంగా ఉన్నపుడు.. తెలంగాణ నుంచి ఎందుకు ఉండకూడదని సీఎం రేవంత్ అన్నారు. అక్కడ ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లనే సాధ్యమయిందని అన్నారు. తమ ప్రభుత్వం కూడా సివిల్స్ లాంటి ఉద్యోగాలలో తెలంగాణ నుంచి ఎక్కువ మందిని ఎంపిక అయ్యే విధంగా కృషి చేస్తుందని అన్నారు. అందుకే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు నగదు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని సింగరేణి తరపున ఇద్దామని డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్గ ముందుకు వచ్చారని గుర్తు చేశారు. ఇది ఆర్థిక సహాయం అనేకంటే.. అభ్యర్థుల విజయాలకు ప్రోత్సాహకంగా భావించాలని కోరారు. అభ్యర్థులు సివిల్స్ కు సెలెక్ట్ అయ్యి తెలంగాణ రాష్ట్రానికి సేవలు చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రిపేర్ అవుతున్న, ఎంపికైన అభ్యర్థులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని.. అందరినీ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

# పరభాషను నేర్చుకోండి

**-మన భాషను గౌరవించాలి : ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి**
**- జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోవడం పట్ల ఆందోళన**



హైదరాబాద్

పరభాషను నేర్చుకుంటూనే మన భాషను గౌరవించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో ఆయన మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో పాల్గొనడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అనీ, దేశ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, కాకా, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మరిచిపోవద్దని సూచించారు. తెలుగు భాషను గౌరవిస్తూ తమ ప్రభుత్వం జీవోలను తెలుగులో ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతికి సహకరించాలని కోరారు. తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 డెవలప్‌మెంట్ ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ, ఏపీ రెండు తెలుగు రాష్ట్రాలు ప్రపంచంతో పోటీపడేలా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. వివిధ దేశాలకు వెళ్లిన తెలుగువారంతా ఒకే వేదిక మీదకు రావడంపట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలున్నాయనీ, తెలుగు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. "రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి%ొ% సాంకేతిక నైపుణ్యాన్ని అందించారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు కంప్యూటర్ యుగాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఆ ఐటీ, సాంకేతిక నైపుణ్యం ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనకు అవకాశాలు కల్పిస్తోంది. ఆర్థికంగా ఉపయోగపడుతోంది. అందుకు కొనసాగింపుగా వైఎస్ఆర్ హయాంలో.. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో మరింత ముందుకు తీసుకెళ్లారు. తెలంగాణ ఆదాయంలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోంది. అందుకు కారణం ఆనాటి ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు. దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్‌లో 35 శాతం మన హైదరాబాద్ నుంచి తెలుగువారే ఉత్పత్తి చేస్తున్నారంటే ఇది మనందరికీ గర్వకారణం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రియాంక గాంధీపై బిధూరి నోటి దురుసు

**-కాంగ్రెస్ నేతల ఖండన**




న్యూఢిల్లీ

కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీపై అనుచితమైన, అసభ్య వ్యాఖ్యలు చేసి సీనియర్ బిజెపి నేత, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి రమేష్ బిధూరి మరో వివాదానికి తెర తీశారు. కల్కాజి నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ తాను గెలుపొందితే ప్రియాంక గాంధీ బుగ్గల్లా కల్కాజీ నియోజకవర్గంలోని రహదారులను సాఫీగా వుండేలా అభివృద్ధిపరుస్తానంటూ నోరు పారేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కాగా దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. రమేష్ బిధూరిపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కల్కాజీ నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అల్కా లాంబా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకెప్పుడూ అలవాటైన అసభ్యకరమైన భాషలో మరోసారి మహిళలను అవమానించారంటూ బిధూరిని తీవ్రంగా విమర్శించారు. మహిళలను గౌరవించని, సభా మర్యాద పాటించని అటువంటి వ్యక్తిని కల్కాజీ ప్రజలు ఎన్నుకుంటారా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రమేష్ బిధూరి తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తమ వైఖరి ఏమిటో సీనియర్ బిజెపి నేతలు చెప్పాలన్నారు. లాంబా నేతృత్వంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు బిధూరి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. శనివారం కల్కాజి నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ బిధూరి ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణ ఢిల్లీ నుండి రెండుసార్లు లోక్‌సభ ఎంపిగా, తుగ్లక్‌బాద్ నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎంఎల్‌గా గెలిచిన బిధూరి ఇటువంటి వ్యాఖ్యలతో వివాదాలు సృష్టించడం కొత్తేమీ కాదు. గతేడాది ప్రారంభంలో లోక్‌సభలో మాట్లాడుతూ బిఎస్‌పి ఎంపి డానిష్ అలీని లక్ష్యంగా చేసుకుని అభ్యంతరకరమైన రీతిలో మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలకు సర్వత్రా ఖండనలు వెల్లువెత్తాయి. ఆయన ప్రవర్తనపై లోక్‌సభా హక్కుల కమిటీకి కూడా నివేదించారు.ాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనెట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మహిళా వ్యతిరేక మనస్తత్వాన్ని, ఆలోచనా ధోరణిని బిజెపి కలిగి వుందన్నారు. మహిళల పట్ల ఆయన ధోరణి ఎలా వుంటుందో ఈ మాటలతో తెలుస్తోందన్నారు. సభలో తన సహచర ఎంపి పట్లనే ఇంత అసభ్యకరమైన భాష ఉపయోగించే వ్యక్తి నుండి ఇంకా ఏం ఆశించగలమని ప్రశ్నించారు. బిజెపి నిజమైన వైఖరి ఇదేనని ఆమె విమర్శించారు. ఆప్ ఎంపి సంజరు సింంగ్ కూడా బిధూరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి బిజెపి నాయకత్వంలో ఢిల్లీ మహిళలు సురక్షితంగా వుండగలరా అని ప్రశ్నించారు. 'ఆయన బిజెపి అభ్యర్థి, ఆయన భాష ఎలా వుందో వినండి,, మహిళలకు ఆ పార్టీ ఇచ్చే గౌరవం ఇలానే వుంటుంది. ఇటువంటి నేతల చేతుల్లో ఢిల్లీ మహిళల గౌరవం భద్రంగా వుంటుందని విశ్వసించగలమా? అని సింగ్ ప్రశ్నించారు.

# ఇమ్మిగ్రేషన్‌పై రాజుకుంటున్న వివాదం

**- హెచ్-1బీ వీసాల జారీపై ఆంక్షలు ఉండొచ్చని అనుమానాలు**
**- పొంచివున్న 'మాగా' మూవ్‌మెంట్ ముప్పు**
**- అంతుచిక్కని ట్రంప్ ఆంతర్యం**



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టేందుకు సన్నాహాలు కొనసాగుతున్న తరుణంలో ఇమ్మిగ్రేషన్‌పై వివాదం రాజుకుంటోంది. హెచ్-1బీ వీసాలపై వాడిగా, వేడిగా రాజకీయ చర్చ నడుస్తోంది. విదేశీ నిపుణులను తాత్కాలిక ప్రాతిపదికపై నియమించుకునేందుకు యాజమాన్యాలను అనుమతించేదే ఈ హెచ్-1బీ వీసా కేటగిరీ. 'ది న్యూయార్క్ పోస్ట్' పత్రికకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో ట్రంప్ హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని సమర్థించారు. తాను ఎప్పుడూ వీసాలను ఇష్టపడతానని, వాటిపై తనకు నమ్మకం ఉన్నదని ఆయన చెప్పుకొచ్చారు. అయినప్పటికీ గందరగోళ సంకేతాలు వస్తూనే ఉన్నాయి.

### భారతీయులే అధికం

గత నాలుగు సంవత్సరాల కాలంలో అమెరికాలో అత్యధిక వేతనాలు అందుకుంటున్న హెచ్-1బీ దరఖాస్తుదారుల్లో 78 శాతానికి పైగా భారతీయులే. వారి ప్రతిపాదిత వార్షిక వేతనం పది లక్షల డాలర్లు దాటుతోంది. ఈ విధంగా అత్యధిక వేతనాలు పొందుతున్న భారతీయుల్లో 25 శాతం మంది మహిళలు ఉన్నారు. మన దేశానికి చెందిన హెచ్-1బీ దరఖాస్తుదారుల్లో 65 శాతం మందిని అమెరికాలోని చిన్న కంపెనీలు స్పాన్సర్ చేస్తున్నాయి. అమెరికా కంపెనీలు స్పాన్సర్ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు మన దేశంలోని కంపెనీలు స్పాన్సర్ చేస్తున్న విదేశీయుల కంటే అధిక వేతనాలు వస్తున్నాయి. అందుకే అమెరికాలో ఉద్యోగాల కోసం యువత పరుగులు పెడుతోంది.

### హెచ్-1బీ వీసా అంటే ?

అసలు హెచ్-1బీ వీసా అంటే ఏమిటి? వృత్తిపరమైన నైపుణ్యం కలిగిన విదేశీయులను ఆ నిపుణత అవసరమైన ఉద్యోగాల్లో తాత్కాలికంగా నియమించుకునేందుకు హెచ్-1బీ నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు అనుమతిస్తాయి. నిర్దిష్ట విభాగంలో బ్యాచ్‌లర్ లేదా హయ్యర్ డిగ్రీ ఉన్న వారు ఈ వీసాలు పొందేందుకు అర్హులు. హెచ్-1బీ కార్యక్రమాన్ని అమెరికా ప్రతినిధి సభ 1990లో ప్రారంభించింది. ప్రారంభంలో దీని కింద ఆర్థిక సంవత్సరంలో 65,000 మందికి అవకాశం లభించేది. 2004 నుండి దానిని 85,000కు పెంచారు. ఇందులో 20,000 వీసాలు అమెరికా యూనివర్సిటీల నుండి మాస్టర్ డిగ్రీలు చేసిన లేదా అధిక విద్యార్హతలు పొందిన వారికి రిజర్వ్ చేశారు.

# సివిల్స్ అభ్యర్థులకు అండగా ఉంటాం..

(మొదటి తరువాయి)

సివిల్స్‌కు ప్రస్తుతం బీహార్ నుంచి ఎక్కువ మంది ఎంపికవుతున్నారని చెప్పారు. మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది ఎంపికయ్యారని చెప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందుకే వారికి రూ.ఒక లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామనీ, దీన్ని సాయంగా కాకుండా ప్రోత్సాహంగా భావించాలని కోరారు. సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ ఎంపిక కావాలని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టంతో పాటు అంకితభావం ఉంటే విజయం వరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది మార్చి 31లోగా 563 గ్రూప్ 1 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేళ్లు ఉద్యోగాల భర్తీలేక నిరుద్యోగులు నష్టపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశానికే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలిచేలా మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్టు ఆయన గుర్తుచేశారు. 14 ఏళ్లుగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించకుంటే, అన్ని అడ్డంకులను, కుట్రలను అధిగమించి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ సివిల్ ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులు తుది పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్వ్యూ సమయంలో ఢిల్లీలో వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతను సివిల్స్ వైపు మళ్లించేందుకే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సింగరేణి పక్షాన ప్రత్యేక కార్యక్రమం తీసుకున్నట్టు తెలిపారు. అందివచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణిని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని భట్టి తెలిపారు. సింగరేణి ప్రాంతంలో గనులు తవ్వి వదిలివేసిన ప్రాంతాలు, ఖాళీగా ఉన్న స్థలాల్లో సోలార్, పంప్‌డ్ స్టోరేజ్ వంటి పద్ధతుల్లో గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్ వైపు మళ్లుతూ బొగ్గుపై ఆధారపడే పరిస్థితి తగ్గుతున్న నేపథ్యంలో గనులు మూతపడే అవకాశముందని భట్టి తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుచూపుతో సింగరేణిని మైనింగ్ రంగంలో దేశంలో విస్తరించే ఆలోచనలో ప్రభుత్వముందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిపుణులను ఆహ్వానించి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్టు చెప్పారు. లిథియం, గ్రానైట్ తదితర గనుల తవ్వకాల వైపు సింగరేణిని తీర్చదిద్దబోతున్నట్టు వివరించారు. గత పాలకులు వారి వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు వాడుకుంటే తాము సింగరేణిని ప్రసిద్ధ సంస్థగా నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్మికుల పిల్లల విద్య కోసం రూ.200 కోట్లకు తగ్గకుండా ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.ఒక కోటి రూపాయలకు పైగా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నామని చెప్పారు. సింగరేణిని కార్మికులు తమ సంస్థ అనుకుంటే మంచి ఫలితాలు సాధిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరాం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత పెరిగేనా?

(మొదటి తరువాయి)

కానీ ఆచరణలో మాత్రం 2024-25లో బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,292 (7.31 శాతం) కోట్లు మాత్రమే కేటాయించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు రూ.21,389 (7.75 శాతం) కోట్లు ప్రతిపాదించింది. అంటే బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం 0.44 శాతం నిధులను తగ్గించడం గమనార్హం. అంకెల్లో చూసినా బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.97 కోట్లు తగ్గించింది. 2023-24 బడ్జెట్‌లో విద్యకు రూ.19,051.25 (6.56 శాతం) కోట్లు కేటాయించింది. అంటే 2023-24 ఆర్థిక సంవత్సరం కంటే 2024-25 బడ్జెట్‌లో రూ.2,241 కోట్లు అదనంగా ప్రతిపాదించింది. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా 15 శాతం నిధులైనా ప్రస్తుతానికి కేటాయించాలి. కానీ అందులో సగం కూడా కేటాయించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం బడ్జెట్‌లో విద్యకు 15 శాతం అయితే రూ.43,673.85 కోట్లు, 10 శాతం అయితే రూ.29,115.9 కోట్లు కేటాయించాలి. రాబోయే 2025-26 బడ్జెట్‌లోనైనా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 15 శాతం నిధులను విద్యారంగానికి కేటాయిస్తుందేమో చూడాలి. ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. ఈ బడ్జెట్‌లో అందుకోసం రూ.500 కోట్లు ప్రతిపాదించింది. ఇప్పటి వరకు దాని అమలు కోసం ఎలాంటి కార్యాచరణను చేపట్టలేదు.

## నేడు కేటీఆర్ విచారణ

# ఏసీబీ అస్త్రాలు సిద్ధం

(మొదటి తరువాయి)

హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి మూడో ముద్దాయిగా ఉన్నారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేసుకు సంబంధించి ఫిర్యాదు చేసిన హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆయనను ఏడు గంటల పాటు ఏసీబీ అధికారులు విచారించి, వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈయనిచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారని తెలిసింది. ముఖ్యంగా, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణకు సంబంధించి లండన్‌కు చెందిన ఎఫ్ఈఓ కంపెనీకి రూ.54.88 కోట్లను ఎవరి అనుమతితో బదిలీ చేశారు? అనే ప్రధాన ప్రశ్న మొదలుకొని ఫిర్యాదులో పేర్కొన్న పలు అంశాలకు సంబంధించి కేటీఆర్‌ను విచారించనున్నారని సమాచారం. ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయమూర్తి తన తీర్పును రిజర్వ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఏసీబీ విచారించే కోణాలపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. మరోవైపు, ఏసీబీ విచారణకు అసలు కేటీఆర్ వస్తారా? లేదా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇంకోవైపు, 7న ఇదే కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల ఎదుట కేటీఆర్ హాజరు కావాల్సి ఉన్నది.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



చారగొండ, జనవరి 5

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదంలో కారు, ట్రాక్టర్లు ఢీకొన్నాయి, ఫలితంగా ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను స్థానికులు గణేష్ (30) మరియు రామకోటి (25) గా గుర్తించారు.

# ఈ-బస్సులతో ఆర్టీసీకి ముప్పు

- కేంద్ర ప్రభుత్వ భారీ సబ్సిడీ ప్రయివేటు సంస్థలకు మాత్రమే..
- డ్రైవర్లు, మెకానిక్‌ల పరిస్థితి అగమ్యగోచరం..
- కొనసాగుతున్న సిబ్బంది సర్దుబాటు ప్రక్రియ
- ఆర్టీసీలో 2030 నాటికి పూర్తిగా- బస్సులు



వరంగల్

విద్యుత్ బస్సులను (ఈ-బస్సులు) ఆర్టీసీలో ప్రవేశపెట్టడం వల్ల ఆర్టీసీ ప్రయివేటు సంస్థగా మారే ప్రమాదముందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే కాలుష్య నివారణ పేరుతో ఈ-డ్రైవ్ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఈ-బస్సులను రంగంలోకి దింపింది. డీజిల్ బస్సుల వల్ల శబ్ధకాలుష్యంతోపాటు వాయుకాలుష్యం అధికమవుతుందని, దీన్ని నివారించడంలో భాగంగానే ఈ-బస్సులను ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధాన పత్రంలో పేర్కొన్నాయి. ఇది చదవడానికి, చూడడానికి బాగానే ఉన్నా, ఈ-బస్సుల తయారీ, ఆపరేటింగ్ చేయడం వంటి వాటిని ప్రయివేటు కంపెనీలకు కేంద్రం అప్పగించడంతో పాటు వాటికే భారీ సబ్సిడీలను ఇస్తోంది. ఇది ప్రభుత్వ రంగంలోని ఆర్టీసీ వంటి సంస్థలకు కాకుండా, ప్రయివేటు సంస్థలకు ఇవ్వడమంటే ప్రయివేటీకరణను ప్రోత్సహించడమేనన్నది అర్థమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఆర్టీసీ వంటి సంస్థలను ప్రయివేటుపరం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా కనిపిస్తోందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు అంటున్నాయి.

ఆర్టీసీలో ఒక్క బస్సుకు ఆరుగురు సిబ్బంది అవసరం. 1:6 నిష్పత్తిలో నియామకాలను చేపట్టేవారు. విద్యుత్ బస్సులు రంగ ప్రవేశం చేస్తే ఈ నియామకాలు పూర్తిగా నిలిపివేసే అవకాశముంది. విద్యుత్ బస్సుల రంగ ప్రవేశంతో 1:1 సిబ్బంది మాత్రమే ఉండే అవకాశముంది. ఈ-బస్సులకు 1 కిలోవాట్‌కు రూ.10 వేల సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. ఇదే సబ్సిడీని ప్రభుత్వరంగంలోని ఆర్టీసీ కార్పొరేషన్‌లకు ఇస్తే ఎంతో లాభదాయకంగా ఉండేదని కార్మికులు అంటున్నారు. 2030 నాటికి రాష్ట్రంలో 9,300 డీజిల్ బస్సుల స్థానంలో విద్యుత్ బస్సులను నడపడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ఇప్పటికే 190 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. హైదరాబాద్‌లోనే 115 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ ఏడాది హైదరాబాద్‌లో 1000 విద్యుత్ బస్సులు, 2026 నాటికి మొత్తం 2,800 విద్యుత్ బస్సులు తీసుకురావడానికి రంగం సిద్ధమైంది.

# ఛత్తీస్‌గఢ్‌లో పేలిన తూటా

(మొదటి తరువాయి)

అబూజ్‌మడ్ ప్రాంతం మావోయిస్టులకు ఒక కంచుకోట. బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్‌లో ఈ ప్రాంతమున్నది. గతేడాది కూడా ఇక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. మావోయిస్టులున్నారన్న సమాచారం అందటంతో నారాయణ్‌పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగావ్ నుంచి డీఆర్‌జీ బృందాలు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు జాయింట్ ఆపరేషన్‌ను జరిపాయని బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర్‌రాజ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. ఇది కొన్ని గంటల పాటు సాగింది. కాల్పులు ఆగిన వెంటనే సెర్చ్ ఆపరేషన్‌ను భద్రతా బలగాలు జరిపాయి. చనిపోయిన నలుగురు మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గోరిల్లా ఆర్మీ (పీజీఎల్ఏ) యూనిఫాం ధరించి ఉన్నారు. మృతదేహాల, అక్కడున్న ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ కానిస్టేబుల్ సన్నూ కరం ప్రాణాలు వదిలారు. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది మొదటిది కావటం గమనార్హం.

# రైతు భరోసాపై అన్నీ అబద్ధాలే..



(మొదటి తరువాయి)

పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అంటేనే అబద్ధాల చరిత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి నిరూపించారనీ, రైతు భరోసా అబద్ధాలపై ఆపార్టీ జాతీయ నాయకుడు రాహూల్‌గాంధీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీపై కూడా ఇలాగే అబద్ధాలు చెప్పారనీ, జనవరి 26 నుంచి రైతుభరోసా అబద్ధానికి చట్టబద్ధత కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని క్షమించదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇచ్చిన మాట తప్పడమేనా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్యోగుల పరిస్థితులు బాగుండేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను కించపరిచారని ఆక్షేపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాదులో హైడ్రా, మూసీ పేరుతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయడంతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ. 1.38 లక్షల కోట్ల అప్పు చేశారనీ. తాము రూ.5,943 కోట్ల రెవిన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసాపై స్పష్టత ఇవ్వలేదనీ, ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.

# ఢిల్లీలో సంక్షేమం ఆగదు



(మొదటి తరువాయి)

సాహిబాబాద్‌లోని ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ నుంచి న్యూ అశోక్ నగర్ ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ వరకూ రైళ్లలో ప్రయాణీకులు, విద్యార్థులతో కలిసి మోడీ ప్రయాణించారు. ఢిల్లీ మెట్రో ఫేజ్ 4లో తొలి సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. జనక్‌పురి వెస్ట్ నుంచి కృష్ణ పార్క్ వరకూ ఈ సెక్షన్ నిర్మించారు. తాజా సెక్షన్‌తో ఢిల్లీ మెట్రో మొత్తం పొడవు 394.448 కి.మీలకు చేరుకుంది. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి వస్తే ఇక్కడ జరుగుతున్న సంక్షేమ పథకాలు ఆగవని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆదివారం రోహిణి ప్రాంతంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఇక్కడ బిజెపి అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పథకాలు ఏవీ నిలిపివేయమని ప్రధాని తెలిపారు. అంటే ఆప్ పాలనలో సంక్షేమ చర్యలు బాగున్నాయని ప్రధాని పరోక్షంగా అంగీకరించినట్లేనని పరిశీలకులు అనుకుంటున్నారు.

# సంపాదకీయం

## విజయంలో విషాదం,అరెస్టుపై 'అ'రాజకీయం

హీరో అల్లు అర్జున్‌కు మామూలు బెయిల్ లభించడం ఊహించిన విషయమే. ఆయన అరెస్టయిన రోజునే హైకోర్టు నాలుగు వారాలు మధ్యంతర బెయిల్ ఇచ్చినపుడే ఆ విషయం స్పష్టమై పోయింది. అయితే ఆ తర్వాత మీడియాలో ఆరోపణలు, ప్రత్యా రోపణలు, రాజకీయ పార్టీలు, సినిమా వర్గాలు వెలిబుచ్చిన స్పందనలు వాతావరణాన్ని వివాదాస్పదం చేశాయి. దీనిపై ఇంత చర్చ ఏమిటంటూనే ఎవరికి వారు తమ వంతు దోహదం చేశారు. అరెస్టు రోజునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు వేడిని పెంచాయి. తెలుగు రాష్ట్రాల్లో ఏ అంశమైనా రభస తప్పదనీ, చర్చ ఎక్కడో మొదలై ఎక్కడికో పోతుందని మరోసారి తేలిపోయింది. వీటన్నిటిలో తమ తమ అవసరాలకొద్దీ, ఆక్కసుల కొద్దీ మాట్లాడిన వారే ఎక్కువ. ఒక సామాజిక కోణంలో దురదృష్టకర సంఘటనపై ఎలా స్పందించాలనే దానికి అవసరమైన సంయమనం గానీ, సమతుల్యత గానీ బొత్తిగా లోపించాయి.మరీ ముఖ్యంగా బీజేపీ, బీఆర్‌ఎస్‌లు రాజకీయ ప్రయోజనం నెరవేర్చుకోవడానికి పడిన తంటాలు హాస్యాస్పదంగా పరిణమించాయి.ఇందులో మరీ దారుణమైంది ఏమిటంటే ఎర్రజెండాలు పాలకపార్టీకి లోబడిపోయాయని ' ఈ మధ్య అనేకసార్లు, వివిధ రూపాల్లో ఆ పత్రికలో వేర్వేరు వ్యాసకర్తలు రాశారు. కొందరు బీఆర్‌ఎస్ నాయకులు కూడా ఇదే ఆరోపణలు వల్లెవేయడం పరిపాటి అయింది. పదేండ్లు పాలించి ప్రజల తిరస్కరణకు గురైన మాజీ పాలకపార్టీగా చేసుకోవలసిన ఆత్మవిమర్శ లేకపోగా ప్రజల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులపై నిందారోపణలు చేయడమే ఇక్కడ విడ్డూరం.కొంతమంది దీన్ని మరీ ముందుకు తీసుకుపోయి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలాగా చేసి సినిమావాళ్లను తామేదో బహిష్కరిస్తున్నట్టు మాట్లాడటం కూడా అలాంటిదే.ఇన్ని విపరీత ధోరణుల కారణంగా ఈ అంశాలను పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.

**ఖర్చులు,లాభాల పోటీ**

బాహుబలితో మొదలుపెట్టి ప్యాన్ ఇండియా, ప్యాన్ వరల్డ్ పాట హిందీలోనూ తెలుగు, తమిళ సినిమాలలోనూ బాగా వినిపిస్తున్నది. చిన్న పరిశ్రమ అయిన కన్నడ కూడా కెజిఎఫ్ తర్వాత ఈ హడా వుడిలో భాగస్వామి అయింది. ఈ క్రమంలో ఖర్చులు విపరీతంగా పెంచి అవసరం లేని హంగులతో అతి భారీగా తీస్తేగానీ నడవబోవనే భావం బలపడింది. భారీగా పెట్టుబడులు కుమ్మరించగలిగిన లేదా భారాలు భరించ గలిగిన కొన్ని కుటుంబాలు, సంస్థలే చక్రం తిప్పుతున్నాయనే భావం బలపడింది. చిన్న చిత్రాలు, భిన్నచిత్రాలు కొన్ని విజయం సాధించినా ఆ ప్రయత్నాలకు పెద్దగా ప్రోత్సాహం లేదు. ప్రభుత్వాలు కూడా స్థిరమైన విధానాలతో ముందుకు రావడం లేదు.తారల తళుకులు, పైపై మెరుగులకు వచ్చిన ప్రాధాన్యత ప్రతిభకు, కొత్త గొంతులకు దక్కడం లేదు. రెండు వందల సినిమాలు వస్తుంటే పది కూడా విజయం సాధించడం లేదనే మాట అందరూ అంటున్నారు గాని అందుకు కారణాలు అన్వేషించడం లేదు. మొత్తం చర్చలో సాంకేతిక నిపుణులు,అంతకు మించి పనిచేసే సినీ **కార్మికుల గురించి చర్చ జరగడం లేదు.**

అంతకంతకూ ఖర్చులు పెంచుకుంటూ, అందులో పారితోషికాలకే అత్యధికంగా వెచ్చిస్తూ పరిశ్రమ ఎవరి అదుపులో వుందో తెలియని అయోమయావస్థలోనూ తమ హీరోల చిత్రాలకు కేరింతలు కొడుతూ, వున్న సొమ్ములు వెచ్చించే అభిమానులనే వారే పునాది. ఒకప్పటి అభిమాన సంఘాల పరిస్థితి మారి సోషల్ మీడియా, మీడియా ద్వారా వీరిని మరింత గట్టిగా ఉపయోగించు కోవడం ఒక వ్యూహంగా మారింది. దానికోసం పదేపదే ఈవెంట్లు, జాతరలు, ప్రీ రిలీజ్, సాంగ్ రిలీజ్ ఇలా, ఈ క్రమంలోనే వేలాది థియేటర్లలో ఒకేసారి విడుదల చేసి,ఎక్కువ షోలు వేసి తాజా సరుకులా అమ్మేసి సొమ్ములు చుట్టేసుకోకపోతే చల్లబడిపోతుంది.అందుకోసం మళ్లీ స్క్రీన్‌ఫ్లెక్స్‌లు, వీటిపైనా కొద్ది మంది పట్టు. కాబట్టి గతంలో లేని విధంగా విడుదల తేదీలు, సీజన్లు కూడా కలసి నిర్ణయించుకోవడం, నెలల తరబడి వాయిదాలు వేసుకోవడం అంతా మార్కెట్ వ్యూహం.ఆ మార్కెట్ కూడా తెలుగు రాష్ట్రాలను దాటి హిందీ ప్రేక్షకులకూ విదేశాల్లోని వారికి నచ్చేలా రూపొందించడం ఒక వలయంగా మారింది.ఇప్పుడు చూస్తున్న పరిణామాలన్నీ దాంట్లో భాగాలే. ఆదిమ భయంతో ఆడుకోవడం(ప్లేయింగ్ విత్ ప్రిమిటివ్ ఫియర్) అనేది హాలివుడ్ ప్రాథమిక ఫార్ములా. అందుకే కథాంశాలు కూడా మరింత మసాలాతోనే భారీగా మారిపోయాయి, నిజానికి గతంలోనూ తొక్కిసలాటతో ఒకటి రెండు వేడుకలను రద్దు చేసుకోవలసిన పరిస్థితులు కూడా ఎదురైనాయి.

**ఏం జరిగింది?**

పుష్ప2 విడుదల సందర్భంగా తొక్కిసలాట ఎవరూ కోరుకున్నది కాదు గానీ ఊహించలేనిది కూడా కాదు. పోలీసులు ఆ అంచనాతోనే హీరోను రావద్దని చెప్పామం టున్నారు. వచ్చిన తర్వాతనైనా జాగ్రత్తలు తీసు కున్నట్టు కనిపించదు.ఇందుకు బాధ్యత ఎవరిదనే వారిపై పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నా అందరి బాధ్యత వుంటుంది. ఆకర్షణగా వున్న హీరో పరివారం జాగ్రత్త తీసుకోవడం అన్నిటికన్నా ముఖ్యం.రేవతి అనే మహిళ మృతి చెందడం నిజంగా విషాదకరం. ఆమె కుమారుడు శ్రీతేజ్ విషమంగా గాయపడి ప్రాణాలతో బయటపడటం ఊరట కలిగించినా అతను ఆరోగ్యపరంగా అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వుంటుంది. ఈ మరణం పట్ల లేటుగా స్పందించిన చిత్ర బృందం అతని విషమ పరిస్థితి సమాచారం చాలా ఆలస్యంగా బయటపెట్టింది. తర్వాత అందిస్తామన్న సాయం అందడానికి కూడా అనేక దశలు విమర్శలు కావలసి వచ్చింది. దాంట్లోనూ అనేక ఘట్టాలున్నాయి. నిజానికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆ కుటుంబానికి భారీ సహాయం అందించాలని గట్టిగా కోరింది. తర్వాతనే నిర్మాతలు, హీరో కలసి రూ.2 కోట్లు అందించారు. థియేటర్ మూసివేత నోటీసుపై ఆ మేనేజ్‌మెంటు కూడా స్పందించింది. ఇవన్నీ మాట్లాడటం, సర్కారుకు మద్దతు తెలపడం ఎలాగో నోరుపారేసు కున్నవారికే తెలియాలి

# విశ్వ మానవత!

కట్టుబాట్లను, అడ్డుగోడలను, కుల మతాల సంకెళ్లను బద్దలు కొట్టాల్సిన చోట, కులవివక్ష కాలకూట విషంలా, కరుడుకట్టిన ఉన్మాదంలా మరుగుతోంది. కుల వ్యవస్థ హిందూ సమాజంలో వేళ్లూనుకుని వున్న పెద్ద రుగ్మత. విజ్ఞానం పెరిగేకొద్దీ అజ్ఞానం, అసమానతలు, వివక్షతలు దూరం కావాలి. అనాగరిక భావజాలాన్ని దూరం చేయాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతతో పోటీ పడుతున్న కాలంలోనూ కుల వివక్ష వెంటాడుతోంది. ఇవి మనిషి శక్తియుక్తుల్ని, ఆత్మవిశ్వాసాన్ని నాశనంచేసే మారణాయుధాలు. అణగారిన కులాల ఉన్నతికి అతి పెద్ద అడ్డుగోడలు. 'నిమ్న జాతుల కన్నీటి నీరదములు/ పిడుగులై దేశమును కాల్చివేయున'ంటూ చాతుర్వర్ణ వ్యవస్థపై నిప్పులు చెరిగాడు జాషువా. దేశంలో కులగజ్జి నరనరానా జీర్ణించుకుపోయి వుంది. పేదరికం వెంటాడుతున్నా అరిసే ఆకల్ని, ఎగసే డొక్కల్ని తొక్కిపెట్టి, రేయింబవళ్లు కష్టపడి ఉన్నత విద్యా సంస్థల్లో సీటు సంపాదించే వరకూ ఎదిగినా.. పేరెన్నికగన్న ఉన్నత విశ్వవిద్యాలయాలు, ముంబాయి ఐఐటీ వంటి విద్యాసంస్థల్లోనూ కులం పేరుతో దూషణలు, అవమానాలు, వేధింపులు తప్పడంలేదు. చదువులో చూపే ఆత్మవిశ్వాసం, వివక్షను ఎదుర్కోవడంలో చూపలేక ఆత్మహత్యలకు పాల్పడే విషాద సంఘటనలు అనేకం. ఈ కులవివక్ష విద్యార్థులకే కాదు%ౌ%ప్రొఫెసర్ల స్థాయిలోనూ తప్పడంలేదు.




'సత్యాలను వాస్తవాల నుంచి గ్రహించాలి' అంటారు మావో సేటుంగ్. కులం కేన్సర్‌లా పట్టణాల్లోని విద్యాధికుల్లోకీ పాకింది. ఈ కులం కేన్సర్ భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు అడుగుపెట్టిన ప్రతిచోటా వ్యాపించింది. ఈ జాడ్యం కులాల పేరుతో హాస్టళ్ల నుంచి కులసంఘాలు, మ్యాట్రిమోనియల్స్ నిర్వాహణ వరకూ వెళ్లింది. అభివృద్ధి చెందుతున్న ఆధునిక భారతదేశం ఎటువైపు పయనిస్తోంది? ఆముక్తమాల్యదలోని మాల దాసరి బతికిన మధ్యయుగాల్లోకా? శూద్ర శంభూకుని నరికివేసిన త్రేతాయుగం వైపా? ఏకలవ్యుని బొటన వేలును ఖండించుకునేలా చేసిన ద్వాపర యుగం వైపా? నిజాలు చెప్పిన లోకాయతుల గ్రంథాలను బూడిద కుప్పలుగా చేసిన రోజుల్లోకా? ఎటు పయనిస్తున్నాం? అన్నదే ప్రశ్న. మానవ వికాసం పరిఢవిల్లాల్సిన స్కూళ్ు, కాలేజీలు, యూనివర్శిటీల్లోనూ కులాల కుంపటి నిత్య అగ్నిహోత్రంలా రాజుకుంటూనే వుంది. తాజాగా%ౌ% దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అంతమొందించేందుకు తీసుకున్న చర్యల గురించి, దేశంలోని అన్ని యూనివర్సిటీల నుంచి సమాచారాన్ని సేకరించి సమర్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో జైళ్లలో ఖైదీలకు పనులు కేటాయించడంలోనూ కులవివక్ష చూపడం సరికాదని, రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం స్పష్టం చేసింది. సాంఘిక సమానత అన్న భావం మత రాజకీయాలకు పూర్తి వ్యతిరేకం. సామాజిక అసమానతలు సహజమైనవని ప్రజలను నమ్మించేందుకు మతోన్మాదులు అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారు. వివక్ష అనేది నయం చేయవలసిన వ్యాధి. విద్య, అవగాహన మాత్రమే దానికి విరుగుడు. పోగొట్టుకున్న హక్కులను పోరాడి నిలబెట్టుకోవాలి. కుల మత మూఢ విశ్వాసాలతో కరుడుగట్టిన మానవ మెదళ్లలో అభ్యుదయకర ఆలోచనల విత్తనాలు మొలిపించాలి. 'రక్తధారలే ఉదయతారలై/ వికసించులే ఆత్మగౌరవం' అంటారు ఓ దళిత కవి. కుల నిర్మూలన జరగనిదే, కులతత్వం నాశనం గాదు. కులతత్వం నాశనం గానిదే, భారతజాతిలో ఐకమత్యం రాదు. అంటరానితనం మంట గలవనిదే, ఒక జాతిగా మనలేము. 'అంధ కుల మత విశ్వాసాలకు సమాధి/ మానవ మేధ వికాసానికి పునాది' అంటాడో కవి. కుల మత ధర్మాల పేరిట సృష్టించిన బొమ్మజెముళ్లు, మనువాదులు కట్టిన మట్టి గోడల సరిహద్దులు విధ్వంసం కావాలి. ఆ శిథిలాల నుంచి సరికొత్త నాగరికత, మానవీయత, సమానత ఉద్భవించాలి. అప్పుడే విశ్వమానవ సమానత వర్ధిల్లుతుంది.

# విహెచ్‌పి విష ప్రచారం - వాస్తవాలు

విశ్వ హిందూ పరిషత్ వారు ఇటీవల ఒక కరపత్రం విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక పద్ధతి ప్రకారం మత వైషమ్యాన్ని రెచ్చగొట్టే ఉద్దేశం దాని వెనుక ఉన్నట్టు మనకు కనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో ముందుకొచ్చిన కొన్ని వివాదాలను వారు ఇందుకు ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీ గురించిన వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినా విహెచ్‌పి మాత్రం కొనసాగిస్తున్నది. ఇప్పుడు దేవాలయాలను హిందూ సమాజానికి అప్పగించాలని, హిందూ దేవాలయాల్లో వివిధ పనుల్లో ఉన్న హైందవేతర ఉద్యోగులందరినీ తొలగిం చాలని, హిందూ దేవాలయాల పరిసర ప్రాంతాల్లో హైందవేతర వ్యక్తులు నడిపే దుకాణాలను మూసి వేయాలని, దేవాలయ ఆదాయాన్ని ప్రజోపయోగ పనులకు మాత్రమే ఖర్చు చేయకూడదని, ఇలా రకరకాల వివాదాలను రెచ్చగొట్టడానికి ప్రచారం ప్రారంభించింది. ప్రస్తుతం రాష్ట్రంలో పాలకవర్గ పార్టీల రాజకీయ వైఖరులు కూడా ఈ ప్రయత్నాలకు ఊతమిస్తున్నాయి. మతోన్మాద శక్తులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ప్రభుత్వ శక్తిని, సహకారాన్ని, ఆర్థిక వనరుల్ని వినియోగించుకొని మరింత బలపడేందుకు మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఈ మధ్యనే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఎదురుదెబ్బ తగలడంతో ఇప్పుడు దేశమంతటా ఈ వ్యూహాన్ని మరింత సిస్టమేటిక్‌గా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ శక్తుల కార్యకలాపాల వలన ఇన్నాళ్ళూ సామరస్య వాతావరణంలో కొనసాగిన రాష్ట్రానికి నేడు మతతత్వ ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో విహెచ్‌పి చేస్తున్న కొన్ని వాదనల సంబద్ధతను పరిశీలిద్దాం. దేవాలయ వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధం అంటూ విహెచ్‌పి వాదిస్తోంది. రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు సంబంధించి నాలుగు అధికరణలు ఉన్నాయి. 25వ అధికరణం ప్రకారం ఏ పౌరునికైనా తనకు నచ్చిన మతాన్ని అనుసరించేందుకు, అనుసరించకుండా ఉండేందుకు వ్యక్తిగతమైన స్వేచ్ఛ ఉంటుంది. 26వ అధికరణం సమూహానికి సంబంధించి ఉమ్మడి మత హక్కును నిర్వచించింది. ఆ సమూహం ఆచరించే మతాచారాలను, విధివిధానాలను వారు రూపొందించుకునే హక్కు వారికి ఉంది. 27వ అధికరణం మతం పేరుతో ప్రజల నుండి ఏ విధమైన పన్నులనూ వసూలు చేయకుండా నిషేధించింది. 28వ అధికరణం మతానికి



సంబంధించి విద్యా సంస్థల్ని ఏర్పాటు చేసుకోడానికి హక్కునిచ్చింది. మత హక్కు అంటే ఎటువంటి పరిమితులూ లేని హక్కుగా అనుకోరాదని రాజ్యాంగం నిర్దేశించింది. కోర్టులు కూడా పలుసార్లు చెప్పాయి. సమాజానికి సంబంధించిన భద్రతకు భంగం లేకుండా, ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు భంగం లేకుండా, సమాజ నైతిక విలువలకు భంగం లేకుండా మత హక్కు కలిగి ఉండొచ్చు. ఒక మతం హక్కు పేరుతో ఇతర మతస్తులకు ఇబ్బంది కలిగించకూడదు. ఉదాహరణకు దీపావళికి టపాసులు కాలుస్తాం. పబ్లిక్ ఆర్డర్‌కు భంగం కలిగించకుండా మాత్రమే కాల్చుకోవచ్చు. మసీదుల్లో మైకులు పెడతారు. ఆ మైకులను ఫలానా సమయాల్లో మాత్రమే వినియోగించాలని, ఫలానా మోతాదు శబ్దంలోనే వాడాలని నిబంధన ఉంటుంది. మత సాంప్రదాయం ప్రకారం దేవాలయాల దగ్గర జంతు వధ చేస్తానంటే కుదరదు. సంప్రదాయాల పేరుతో సమాజానికి చేటు తెచ్చే కార్యకలాపాలను కొనసాగించడం హక్కుగా పరిగణించ కూడదు.

ముస్లింలు, క్రైస్తవులు నడిపే వాటిలో ప్రభుత్వం జోక్యం చేసుకోదు కాని హిందువుల దేవాలయాల విషయంలోనే జోక్యం చేసుకుంటుందని, దేవాలయాలు స్వతంత్రంగా నడవాలే తప్ప వాటిలో ప్రభుత్వ ప్రమేయం ఉండకూడదన్నది మరో వాదన. ఈ వాదనలో పస లేదని చారిత్రికంగా పరిశీలిస్తే తేటతెల్లమౌతుంది. చారిత్రికంగా దేవాలయాల మీద రాజులు, జమీందారులు అజమాయిషీ చేశారు. నిధులను, భూములను సమకూర్చారు. మసీదులు కూడా నవాబుల, జమీందారుల పెత్తనం కిందనే నడిచేవి. గురుద్వారాలు పాలకుల నిర్వహణలోనే నడిచాయి. బ్రిటిష్ వలసదార్లు పాలకులయిన తర్వాత, ప్రార్ధనా మందిరాల నిర్వహణకు అనేక చట్టాలు చేశారు. స్వతంత్రం వచ్చాక భారత ప్రభుత్వం ఎండోమెంట్ చట్టం తెచ్చింది. వక్ఫ్ చట్టం వచ్చింది. గురుద్వారాలకు చట్టం చేసింది. చర్చిలను ఎక్కడ నిర్మించాలన్నా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. హిందూ మతం తప్ప మిగిలిన మతాల విషయంలో ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు అన్న వాదన వాస్తవం కాదు. తిరుపతి దేవస్థానం చరిత్రను చూస్తే ఏ కాలంలో ఏ ప్రభుత్వాల ప్రమేయం ఏవిధంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడ దేవాలయాన్ని తొలుత నిర్మించిన రాజు తొండమానుడు. ఆ తర్వాత చోళులు, వారి తర్వాత పాండ్యులు, పల్లవులు దేవాలయాన్ని ఆదరించి అభివృద్ధికి తోడ్పడ్డారు. ఆ తర్వాత మరాఠా ప్రభువులు మొదటిసారిగా ప్రాథమికమైన పాలనా చట్రాన్ని ఏర్పరిచారు. రామానుజాచార్యులు జీయర్ మఠం స్థాపించి పూజారులకు ఆగమ విధుల్లో శిక్షణ ఇచ్చారు. ఆ పద్ధతులు నేటికీ కొనసాగుతూనే వున్నాయి. నిజాం సర్కార్ దేవస్థానం నిర్వహణకు ఆ కాలంలోనే ఐదు వేల రూపాయలు మంజూరు చేసింది. బ్రిటిష్ పాలకులు కొన్ని చట్టాలను తీసుకొచ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిటిడి పరిపాలనకు చట్టాలను రూపొందించింది. ప్రార్ధనా మందిరాల విషయంలో ప్రభుత్వ ప్రమేయం రాజ్యాంగ లౌకిక విలువలకు అనుగుణంగా ఉండాలి. మత క్రతువులు, విధానాల విషయంలో ప్రభుత్వ ప్రమేయం లేకుండా రాజ్యాంగం పరిమితులు విధించింది

# రైతుభరోసా.. ఏటా రూ.12 వేలు

-వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకూ వర్తింపు
-భూమిలేని కూలీలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' కింద రూ.12 వేలు
-రేషన్‌కార్డులు లేని వారికి కొత్త కార్డులు
-ఈ నెల 26 నుంచి అమలు చేయాలని మంత్రిమండలి నిర్ణయం
-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
-పంచాయతీరాజ్ శాఖలో 588 కారుణ్య నియామకాలకు ఆమోదం




పజా స్వేచ్ఛ హైదరాబాద్

సచివాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క.చాలా ఏళ్లుగా రాష్ట్రంలో రేషన్‌కార్డుల సమస్య ఉంది. ఇప్పటివరకు కార్డులు లేని వారికి కొత్తగా ఇవ్వాలని నిర్ణయించాం. మంత్రివర్గ సమావేశంలో ఆమోదించిన పథకాలు 26 నుంచి ప్రారంభమవుతాయి. అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగం అమలైన 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పథకాలు ఆ రోజునుంచి అమలు చేయాలని నిర్ణయించాం.

-సీఎం రేవంత్.

తెలంగాణలో వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతుభరోసా పథకం కింద ఏటా రూ.12 వేలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం నుంచి దీనిని అమలు చేస్తామన్నారు. అదేరోజు నుంచి భూమిలేని వ్యవసాయ కూలీలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద రూ.12 వేల సాయం అందిస్తామని వెల్లడించారు. రేషన్‌కార్డులు లేనివారికి అదేరోజు నుంచి కొత్త కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వాదాయం పెంచడం.. పేదలకు పంచడం తమ విధానమని స్పష్టంచేశారు. శనివారం సచివాలయంలో మంత్రిమండలి సమావేశం ముగిసిన అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి సీఎం రేవంత్ విలేకరులతో మాట్లాడారు.'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని, వ్యవసాయాన్ని పండగ చేయాలని ప్రభుత్వం పట్టుదలతో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నాం. వీటికి సంబంధించి ఇప్పటివరకు ప్రసార సాధనాలు ఊహాగానాలతో గందరగోళం సృష్టించాయి. వీటిని పటాపంచలు చేస్తూ మా సహచర మంత్రుల సూచనల మేరకు నిర్ణయం తీసుకొని రైతులకు శుభవార్త వినిపిస్తున్నాం. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించాలని నిర్ణయం తీసుకున్నాం. గత ప్రభుత్వం రైతుబంధు రూ.10 వేలు ఇస్తే.. మేం ప్రజాపాలనలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 వేలు పెంచి అందరికీ రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. భూములున్న వారికి రైతుభరోసా వస్తుంది. తండాలు, గూడేల్లోని వ్యవసాయ రైతు కుటుంబాలకు భూమి లేకపోవడంతో శాపం కాగా.. వారిని ఆదుకోకపోవడం శాపం అవుతుంది. నేను, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనలకు వెళ్లినప్పుడు ఈవిషయాన్ని మా దృష్టికి తెచ్చారు. వారు మనలో భాగమేనని గుర్తించి.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంగా నామకరణం చేస్తున్నాం. చాలా ఏళ్లుగా రాష్ట్రంలో రేషన్‌కార్డుల సమస్య ఉంది. ఇప్పటివరకు కార్డులు లేని వారికి కొత్తగా ఇవ్వాలని నిర్ణయించాం. ఈ పథకాలు ఈనెల 26 నుంచి ప్రారంభమవుతాయి.

-రాళ్లూరప్పలకు ఇవ్వం

రాళ్లూరప్పలు, కొండలు, గుట్టలు, స్థిరాస్తి వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములు, నాలా మార్పిడి చేసినవి, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన.. వ్యవసాయయోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదు. దీనికి సంబంధించి రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారం సేకరిస్తారు. గ్రామసభలు నిర్వహించి ప్రజలకు వివరిస్తారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు, స్థిరాస్తి భూములు, ప్రభుత్వం సేకరించిన భూములకు రైతుబంధు ఇచ్చారు. రెవెన్యూ రికార్డులు, ధరణిలో లోపాల వల్ల ఇది జరిగింది. రైతుభరోసాలో అలా జరగదు. అనర్హులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వివరాలు అందించాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగానే రైతుభరోసా కోసం సాయం రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచాం. భూమిలేని పేదలకు రూ.12 వేలు ఇస్తున్నాం. ఆదాయ వనరులు పెంచడం.. పేదలకు పంచడం, మా ప్రభుత్వ విధానం.. ఎంత వెసులుబాటుంటే అంత మేలు చేయాలన్నదే మా ఆలోచన. దీనిపై అనవసర వివాదాలకు తావివ్వొద్దు" అని సీఎం పేర్కొన్నారు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**పంచాయతీరాజ్ శాఖలో 588 కారుణ్య నియామకాలు**

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో 588 కారుణ్య నియామకాలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లలో పనిచేసే 588 మంది సిబ్బంది అనారోగ్య, ఇతర సమస్యలతో మరణించారు. వారి కుటుంబాలకు చెందినవారు ఉద్యోగాల కోసం కారుణ్య నియామకాలు చేపట్టాలని ఆరేళ్లుగా కోరుతున్నారు. మంత్రి సీతక్క సాంకేతిక న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకొని నియామకాల కోసం విన్నవించగా... మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

**-కార్పొరేషన్‌గా కొత్తగూడెం.. మున్సిపాలిటీగా ములుగు**

కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చేందుకు, ములుగు పంచాయతీని మున్సిపాలిటీగా చేసేందుకు మంత్రిమండలి అనుమతించింది. 2022 సెప్టెంబరులోనే రాష్ట్ర శాసనసభ ములుగును పురపాలికగా చేసేందుకు బిల్లును ఆమోదించినా.. దానికి గవర్నర్ ఆమోదం తెలపలేదు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క గవర్నర్‌ను కలిసి చర్చించారు. బిల్లులో లోపాలను గవర్నర్ కార్యాలయం తెలపడంతో.. దానిని సవరించి కొత్త ప్రతిపాదనను మంత్రిమండలికి సమర్పించగా ఆమోదం లభించింది.

**దరఖాస్తు లేకుండానే...**

రైతుల నుంచి ఎలాంటి దరఖాస్తు అవసరం లేకుండానే రైతు భరోసా చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించింది. వ్యవసాయ యోగ్యమైన భూమికే ఇవ్వాలని నిర్ణయించినందున మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు నగదు చెల్లింపు, రేషన్‌కార్డులతో పాటు డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకోవాలన్న ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు తెలిసింది. అన్ని పంటలకు కలిపి సుమారు కోటి 30 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇవ్వాల్సి వస్తుందని అధికారులు మంత్రివర్గం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. "ప్రతి రైతుకు భరోసా అందాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు అవకాశం లేదు, అలాంటప్పుడు వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి ఇస్తామని నిర్ణయించడమే మేలు" అని ఎక్కువ మంది మంత్రులు అభిప్రాయపడినట్లు తెలిసింది. ఎకరాకు పంటకు రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి.. రూ.ఆరు వేల చొప్పున ఏడాదికి రూ.12వేలు ఇవ్వడంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. చివరకు ఆర్థిక పరిస్థితి, మిగిలిన పథకాలు, రుణమాఫీ, బోనస్ అమలు ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది.

**మల్లన్నసాగర్–హైదరాబాద్ తాగునీటి పథకానికి ఆమోదం**

హైదరాబాద్ తాగునీటి అవసరాలకు రెండు, మూడు దశలు కలిపి ఒకేసారి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల గోదావరి నీటిని మళ్లించే పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో హైదరాబాద్ తాగునీటికి 15 టీఎంసీలు వినియోగించుకోవడం, మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఉస్మాన్‌సాగర్‌కు, హిమాయత్‌సాగర్‌కు ఐదు టీఎంసీలు మళ్లించడం, అత్యవసర సమయంలో ఇందులో కూడా రెండున్నర టీఎంసీలు తాగునీటికి వినియోగించుకొనేలా రూపొందించిన ఈ పథకానికి జలమండలి బోర్డు ఆమోదం తెలపగా, దీనికి మంత్రివర్గం ఆమోదం కూడా లభించింది.

**హరిత ఇంధనానికి ప్రోత్సాహం!**

రాష్ట్రంలో హరిత ఇంధనం(గ్రీన్ ఎనర్జీ) ఉత్పత్తి, వినియోగాన్ని ప్రోత్సహించాలని రాష్ట్ర మంత్రిమండలి చర్చించింది. కొత్తగా రూపొందించిన 'రాష్ట్ర ఇంధన పాలసీ'పై కొంతసేపు సీఎం రేవంత్, మంత్రులు చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండు, వినియోగానికి తగినంతగా ఉత్పత్తి పెంచాలని మంత్రులు అభిప్రాయపడినట్లు సమాచారం. కాలుష్యం లేకుండా హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడం వల్ల పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కొత్త పాలసీలో ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీనిపై సమావేశంలో కేవలం చర్చలు మాత్రమే జరిగాయని, తదుపరి మంత్రిమండలి భేటీలో దీనిని ఆమోదించే అవకాశాలున్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి విద్యుత్కేంద్రాల నిర్మాణంపై జ్యుడిషియల్ కమిషన్ నివేదికపై ఏం చర్యలు తీసుకోవాలనే దానిపై అడ్వొకేట్ జనరల్(ఏజీ) నుంచి న్యాయసలహా తీసుకోవాలని మంత్రిమండలి నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు నివేదికను ఏజీకి పంపాలని అధికారులకు సూచించారు. ఏజీ నుంచి సమాధానం వచ్చాక తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



పజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట, జనవరి 05

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఏరోళ్ల ఎల్లయ్య కుటుంబానికి ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) ఆదివారం 5000 ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వగల భిక్షపతి, గొర్ల కాపుర సంఘం చెర్మెన్ వస్పరి పురుషోత్తం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ నర్సింహ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడిశెల నగేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్న్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షునిగా సాధనబోయిన శంకర్



పజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట, జనవరి 05

రాజపేట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులుగా సాధనబోయిన శంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు మాజీ అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, ఎక్కల దేవి శ్రీహరి, జెన్న సిద్ధులు, కుమ్మరి లక్ష్మణ్, శ్రీను నాయక్, కోయ ఉపేందర్, మధు, బీరయ్య, బిర్రు సురేష్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి మంత్రాల సుమన్ సాయం.




పజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట, జనవరి 05

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవలే పోకల బాలనర్సయ్య మరణించగా మంత్రాల సుమన్ ఆధ్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం సహాయం గా అందజేసారు. ఈ కార్యక్రమం లో మంత్రాల సుమన్, చిగుర్ల గణేష్, సి పి ఐ గ్రామ శాఖ అధ్యక్షులు మూల హరినాథ్, నంగి మహేష్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీర శైవ లింగాయత్ లింగ బిలిజలను ఓబీసీ లో చేర్చాలి

-ప్రత్యేకమైన బడ్జెట్ తో సంక్షేమ పథకాలు అమలు చేయాలి





పజా స్వేచ్ఛ జనవరి 05 రామన్నపేట ప్రతినిధి

వీర శైవ లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ లో చేర్చాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరేశైవ లింగాయత్ లింగ బలిజలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు జుడుగుల ఆడవప్ప,పురాణ మఠం మల్లికార్జున్,పట్టణ అధ్యక్షులు మోకాళ్ళ వీరేష్,అమీరి శెట్టి భద్రయ్య,రామ్ శివకుమార్,గోధుమల సంగప్ప,బాపూరి మల్లికార్జున్, ఆళ్ల బాలకృష్ణ,పొగాకు కొండయ్య,ఏనుతుల రమేష్, పల్లం మనోజ్ కుమార్, భద్రప్ప,అన్నపూర్ణ, భాగ్యమ్మ, సరిత,పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు

## కే టి ఆర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ యాదవ్



**పజా స్వేచ్ఛ జనవరి 05 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్ )**
నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుఆర్.జమ్మయ్య,నరసింహ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్, స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొనరు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



**పజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట,జనవరి 05**
రాజపేట మండలం లోని 16 గ్రామాల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన చల్లూరు వాసులు.



**పజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట, జనవరి 05**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను ఆదివారం చల్లూర్ వాసులు కలిశారు.గత కొన్ని సంవత్సరాలుగా చల్లూరు గ్రామంలో ,రెండు అంగన్వాడీ సెంటర్లు ఉండగా గత కొన్ని సంవత్సరాల నుండి ప్రవేటు భవనాల్లో కిరాయికి నిర్వహిస్తున్నారు పిల్లలకు గ్రౌండ్ లేక బాత్రూమ్స్ లేక ఇబ్బంది పడుతున్నారని, రెండు సెంటర్లకు గాను ఒక సెంటర్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఇస్తానని మాట ఇవ్వడంతో రెండవ సెంటర్ తీన్మార్ మల్లన్న వారి నిధులలో మొదటగా ఒక భవనం ఇస్తానని హామీ ఇచ్చారన్నారు . ఈ కార్యక్రమంలో బొంత సుధాకర్ ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు , గంగు భవనంద్ రెడ్డి ,గడమల యాదేందర్ , మీస కరుణాకర్ ,నంగునూరు నరేష్ గౌడ్, చాడా బంగారి తదితరులు పాల్గొన్నారు.

## గుడి కుల్చాలని చూస్తున్న రియాల్టర్లు

ప్రశాంతంగా ఉంటున్న బాబా నగర్ లో అల్లకల్లోలాలు సృష్టించడానికే ఇలాంటి దుశ్చర్యలు





**పోచారం డిసెంబర్ 5 పజా స్వేచ్ఛ** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి బాబా నగర్ లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్ కి గుడి అడ్డుగా వస్తుందని తొలగించాలని ప్రయత్నించగా, గమనించిన స్థానికులు పోలీసులకు తెలియజేయగా వారిని పోలీస్ స్టేషన్లకు తరలించడమైనది. బాబా నగర్ కు చెందిన కాలనీవాసులు, కాలనీ పెద్దలు అబ్బావతి నరసింహ ఇట్టి విషయాన్ని పోలీసులు వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు లో గుడిని కూల్చాలని చూసినా వారిని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు ఇన్వెస్టిగేషన్ చేసి బాధ్యులకు కఠిన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికలు మరియు

# మన దేశం గ్రామాల్లోనే నివసిస్తుంది

**పజా స్వేచ్ఛ హైదరాబాద్**
ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం పల్లెలను ప్రగతి పథంలో నిలపాల్సిన బాధ్యత dpo లదే గ్రామీణ ప్రజలకు గౌరవప్రదమైన జీవనం అందేలా చూడాలి గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి స్థానిక పరిస్థితులను బట్టి ప్రణాళికల రూపొందించుకుని, ఆచరణలో పెట్టాలి స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోయినా, ఒత్తిడి తట్టుకుని పని చేసిన డిపిఓ లకు అభినందనలు గ్రామీణ ప్రజలకు సేవ చేసే భాగ్యం మీకే దక్కింది అందుకే ఉద్యోగంలో కాకుండా బాధ్యతగా ఉండాలి మానవతాన్ని జోడించి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయి తప్పులను సరిదిద్దుకుని విధుల్లో వేగం పెంచండి నేను ఎంత సున్నితమో.. అంత కఠినం కూడా ఉద్యోగులుగా మీ సమస్యలను పరిష్కరించేందుకు నా వంతు సహకారం ఉంటుంది అదే సమయంలో విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు 2017 నుంచి మన శాఖలో పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాల ఫైల్ ను క్లియర్ చేయించిన విధంగానే.. మీ సమస్యలు ఉంటే కూడా పరిష్కరిస్తా సిబ్బందితో 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహించండి మనమొక్కరమే పని చేస్తే చాలదు మన కింద ఉన్న సిబ్బందితో స్నేహపూర్వక



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

సంబంధాల కొనసాగించి పనులు చేయించాలి నా శాఖనే నా కుటుంబం గా భావిస్తా.. పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉండటాన్ని అదృష్టంగా భావిస్తా కింది వర్గాలకు సామర్థ్యం లేదు అనే దురాభిప్రాయం సమాజంలో ఉంది మన పనితీరుతో ఆ అభిప్రాయం తప్పని నిరూపించాలి కోయ జాతికి చెందిన నేను కాంగ్రెస్ ఇచ్చిన అవకాశంతో మంత్రి అయ్యాను పంచాయతీరాజ్ శాఖను నేను ఫ్యామిలీ గా భావిస్తా మీరు కూడా మన శాఖను ఫ్యామిలీగా భావించాలి ఫీల్డ్ విజిట్స్ పెంచండి, శాఖపై మీ ముద్ర ఉండేలా చూసుకోండి మీ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛదనం పచ్చదనం, పనుల జాతరను విజయవంతం చేశాము సీఎం గారు కూడా మన పనిని అభినందించారు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను వేగవంతం చేయండి గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయండి వేసవిలో తాగిన సమస్యలు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టండి మనం సరఫరా చేస్తున్న తాగు నీటిపై నమ్మకం కలిగేలా ప్రజలకు అవగాహన కల్పించండి మన శాఖకు వన్నె తెచ్చే విధంగా పనిచేయండి.. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దండి డిపిఓలతో ప్రతి నెల సమీక్ష సమావేశం నిర్వహించి.. పనుల పురోగతిని పర్యవేక్షిస్తాం గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో సఫాయి కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్ల దే కీలక పాత్ర అందుకే గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు ఇక నుంచి ప్రతి నెల 5 లోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నాం గ్రామ పంచాయతీ నుంచి కాకుండా కమిషనర్ కార్యాలయం నుంచే ఏకకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని అవలంబిస్తున్నాం

## జాబ్ క్యాలెండర్ ప్రకారం
# ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ

-మహాత్మ జ్యోతీరావు పూలే ప్రజాభవన్‌లో జరిగిన రాజీవ్ గాంధీ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

**పజా స్వేచ్ఛ హైదరాబాద్**
ఈ సందర్భంగా UPSC సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సింగరేణి సౌజన్యంతో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేశారు. సివిల్స్ లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని,ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కాదని, ప్రోత్సాహకంగా భావించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా 55,143 ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని వివరించారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో సహా తెలంగాణ ఏర్పడిన 14 ఏళ్లుగా గ్రూప్ 1



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

నిర్వహించలేదని గుర్తుచేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందుకు ఉన్న అడ్డంకులు,కుట్రలను అధిగమించి 563 గ్రూప్ 1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామన్నారు.వచ్చే మార్చి 31 లోగా గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాలను పూర్తి చేయబోతున్నామని చెప్పారు. సాధించాలన్న పట్టుదల ఉంటేనే విజయం వరిస్తుందని, ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.రేపటి భవిష్యత్తులో మీరు భాగస్వామ్యం కావాలని, అత్యధికంగా సివిల్ సర్వీసెస్ సాధించి తెలంగాణ ముందు భాగంలో నిలపాలని ఆకాంక్షించారు. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని,సివిల్స్ సర్వీసెస్‌లో దేశంలోనే అత్యధికంగా ఎంపికవుతారని గర్వంగా చెప్పుకునే స్థాయికి తెలంగాణ చేరుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు. ఇదే వేదికగా సింగరేణి సిబ్బందికి ఆర్థిక భద్రత కల్పించడానికి ప్రతి కార్మికుడికి 1.25 కోట్ల ప్రమాద బీమా భద్రత కల్పించడానికి సంబంధించి సింగరేణి సంస్థకు బ్యాంక్ ఆఫ్ బరోడాకు మధ్య ఒప్పందం కుదిరింది.ముఖ్యమంత్రి సమయంలో సింగరేణి చైర్మన్, సీఎండీ బలరాం నాయక్ గారు, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు తో పాటు కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు,అధికారులు హాజరయ్యారు.

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బాలగౌని వెంకటేష్ గౌడ్ (కాంగ్రెస్ పార్టీ మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి)



**పజా స్వేచ్ఛ జనవరి 5 పోచారం మున్సిపాలిటీ**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధి రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 68/13 లో నివాసముండే నీలి శ్రీనాథ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగౌని వెంకటేష్ గౌడ్ వెంటనే స్పందించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిస్తూ మరణించిన వ్యక్తి తల్లి నీలి పద్మావతికి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బాలగౌని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు ఇలా అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు ఉల్లెంగుల బలరాం, యు వెంకటేశం దేవేందర్, నాగరాజు గౌడ్,సారగండ్ల రమేష్ మేడిపల్లి చలపతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ప్లేయర్స్ కి టీ షర్ట్స్ బహూకరించిన చాడా తిరుపతిరెడ్డి.



**నడికూడ జనవరి 5 పజా స్వేచ్ఛ**
నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఐదు జిల్లాల క్రికెట్ పోటీలు చాడా తిరుపతిరెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా చాడా తిరుపతిరెడ్డి చర్లపల్లి క్రికెట్ టీం సభ్యులకు తన సొంత ఖర్చులతో టీ షర్ట్స్ బహుకరించి చాడ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఐదు జిల్లాలతో పోటుపడుతున్న మా గ్రామ క్రికెట్ టీం యువకులు ప్రైస్ కొట్టవలసిందిగా కోరారు. 15 రోజులు జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ ని దిగ్విజయంగా పూర్తి చేయాలని గ్రామం తరపున కోరుకుంటున్నాను. దాదాపుగా ఐదు జిల్లాల నుండి ఇప్పటివరకు 45 టీములు రిజిస్ట్రేషన్ చేసుకున్నవి ఈ పోటీలో 15 రోజులపాటు జరిగే అవకాశం ఉన్నది ప్రతిరోజు మూడు టీములు ఒక మ్యాచ్ కి 10 ఓవర్లు నిర్ణయించడం జరిగినది మొదటి బహుమతి 20 వేల రూపాయలు నగదుగా రెండవ బహుమతి పదివేల రూపాయలు నగదుగా అలాగే మ్యాన్ అఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ కీపర్ గా రాణించిన ప్లేయర్స్ కి బహుమతులు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందికొండ బుచ్చిరెడ్డి, ముస్క దేవేందర్, బండి కరుణాకర్, దూడే అనిల్, ముదిరాజ్ కాలనీ యువకులు గ్రామంలో ఉన్న వివిధ సంఘాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బిజినెస్

# మెంటల్ ఎక్కే ఫీచర్లతో మరో సూపర్ కారు రిలీజ్ చేసిన కియా.. బుకింగ్స్ ఓపెన్..!

భారతదేశంలో కియా సిరోస్ లాంచ్ తన ఎస్‌యూవీ లైనప్‌లో సోనెట్, సెల్టోస్ వంటి వాటి సరసన సిరోస్ కూడా చేరింది. ఈ కారు ముఖ్యంగా టాటా నెక్సాన్, మారుతి బ్రెజ్జా, హ్యుందాయ్ వెన్యూ వంటి వాటికి పోటీగా లాంచ్ చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కియా సిరోస్‌ను రూ.25,000 టోకెన్ మొత్తంతో బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులో ఉంది. భారతదేశంలోని కియా షోరూమ్స్‌తో పాటు కియా అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈ కారు బుకింగ్ చేయవచ్చు. ఈ కారు ధర ఫిబ్రవరి 1న ధరలు వెల్లడిస్తారు. అలాగే మార్చి నెల నుంచి సిరోస్ ఎస్‌యూవీల డెలివరీని ప్రారంభించనుంది. సిరోస్ ఎస్‌యూవీ ధర భారత మార్కెట్‌లో రూ. 10 లక్షల నుండి (ఎక్స్-షోరూమ్) ఉండే అవకాశం ఉంది. కియా సిరోస్ ఎస్‌యూవీ ఆరు వేరియంట్లలో లభ్యం కానుంది. వీటిలో హెచ్‌టీఎక్స్, హెచ్‌టీఎక్స్ ప్లస్, హెచ్‌టీఎక్స్ ప్లస్ ఆప్షనల్, హెచ్‌టీకే, హెచ్‌టీకే ఆప్షనల్, హెచ్‌టీకే ప్లస్ వేరియంట్స్‌లో



వినియోగదారులు ఈ కారును కొనుగోలు చేయవచ్చు. ఈ ఎస్‌యూవీ ఎనిమిది సింగిల్ టోన్ ఎక్స్‌టర్నల్ కలర్ ఆప్షన్స్‌లో అందుబాటులో ఉంటుంది. సిరోస్ కారు లాంచ్ సమయంలో ఫ్రాస్ట్ బ్లూ థీమ్‌తో లాంచ్ చేశారు. కియా సిరోస్ ఇంటీరియర్ బ్లాక్, గ్రే డ్యూయల్-టోన్ థీమ్‌తో మట్టే ఆరెంజ్ యాక్సెంట్లతో వస్తుందని తెలుస్తుంది. కియా సిరోస్ కారు 30 అంగుళాల ట్రినిటీ పనోరమిక్ డ్యూయల్-స్క్రీన్ సెటప్‌తో వస్తుందని అంచనా వేస్తున్నారు. కియా సిరోస్ టచ్ ఇన్ఫోటైన్మెంట్ డిస్ ప్లే, ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటాయి. అలాగే వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, ముందు, వెనుక వరుసల్లో వెంటిలేటెడ్ సీట్లు, స్లైడింగ్, రిక్లైనింగ్ రెండవ వరుస సీట్లు, వైర్ లెస్ ఛార్జర్, ట్విన్ యూఎస్‌బీ పోర్ట్‌లతో ఈ కారును లాంచ్ చేశారు. ఈ ఎస్‌యూవీ కారు డ్యూయల్ పేన్ పనోరమిక్ సన్‌రూఫ్‌తో రావడంతో యువతను అమితంగా ఆకర్షిస్తుంది. భద్రత పరంగా కూడా కియా అనేక ఫీచర్లతో సిరోస్‌న్న ప్యాక్ చేసింది. లేన్ కీప్ అసిస్ట్‌లతో సహా 16 అధునాతన అనుకూల లక్షణాలతో 2వ ఏడీఏఎస్ జాబితాలో అగ్రస్థానంలో ఉంది.

## ఎస్బీఐ నుంచి రెండు కొత్త డిపాజిట్ పథకాలు

**న్యూఢిల్లీ**

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) కొత్త రెండు డిపాజిట్ పథకాలను ఆవిష్కరించింది. బ్యాంకింగ్ వ్యవస్థలో తగ్గుతున్న డిపాజిట్ల నేపథ్యంలో వీటిని అందుబాటులోకి తెచ్చినట్లు స్పష్టమవుతోంది. హర్ ఘర్ లఖ్‌పతి, ఎస్‌బిఐ ప్యాట్రన్స్ పేరుతో కొత్త డిపాజిట్ పథకాలను ఆవిష్కరించామని ఎస్బీఐ ఛైర్మెన్ సిఎస్ శెట్టి తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులు పొదుపు చేసిన డబ్బులు వృద్ధి చెందడంతో పాటు, ఆర్థికంగా వారికి వెసులుబాటు ఉండేలా ఈ పథకాలను రూపొందించామన్నారు. హర్ ఘర్ లఖ్‌పతి రికరింగ్ ప్లాన్‌లో రూ.1లక్షతో పాటు తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. రికరింగ్ డిపాజిట్లకు కనీస కాలావధి 12 నెలలు కాగా, గరిష్ఠ వ్యవధి 120 నెలలుగా ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎస్‌బిఐ ప్యాట్రన్స్ ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకం. వయో వృద్ధులకు ఉపయోగ పడేలా ఈ పథకాన్ని రూపొందించారు. వీటిపై కనీస వడ్డీ రేటు 6.5 శాతంగా ఉంది.

# మరో వీఆర్ఎస్ వద్దు

-హెచ్చరించిన బీఎస్ఎన్ఎల్ ఈయూ

- కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లనే ఈ సంక్షోభం

**న్యూఢిల్లీ**

మరో దఫా స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని (వీఆర్ఎస్) అమలు చేయడం వల్ల బీఎస్ఎన్ఎల్ పూర్తిగా నిర్వీర్యమై పోతుందని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) హెచ్చరించింది. ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలు ఏమైనా వుంటే వెంటనే వాటిని ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బీఎస్ఎన్ఎల్ యాజమాన్యాన్ని కోరింది. వారు అనుసరించే విధానాల వల్లనే బీఎస్ఎన్ఎల్‌లో సంక్షోభం నెలకొంటోందని విమర్శించింది. ప్రయివేటు రంగ వ్యక్తులకు అనుకూలంగా వుండేలా బీఎస్ఎన్ఎల్‌ను ఒక పద్ధతి ప్రకారం నాశనం చేసేందుకు దారి తీసేలా విధానాలను అనుసరిస్తున్నారని యూనియన్ విమర్శించింది. ఈ మేరకు సంస్థ ఛైర్మెన్, ఎండీలకు యూనియన్ లేఖ రాసింది. ఫైబర్ టు ది హోమ్ (ఎఫ్‌టీటీహెచ్) కనెక్షన్లను ఇవ్వడానికి, నిర్వహించడానికి తృతీయ పక్షాలను ఉపయోగించుకోవడానికి సిబ్బంది కొరత అని చెబుతున్నారని, మరోవైపు సంస్థకు నష్టాలు రావడానికి అధికంగా వున్న సిబ్బందే కారణమని చెబుతున్నారని ఇలా యాజమాన్యం ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని విమర్శించింది. ప్రయివేటు టెలికం కంపెనీలు 5జి సేవలను అందిస్తుండగా, ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్‌కు 4జీ సేవలను అమలు చేయడంలో కూడా నిరవధికంగా జాప్యం జరుగుతోందని విమర్శించింది.

# వరుసగా రెండోసారి.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆస్ట్రేలియా

పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది. జూన్‌లో జరిగే ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా గద కోసం పోరాడనున్నాయి. రెండేండ్ల క్రితం జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా ట్రోఫీని ముద్దాడింది.కాగా, సిడ్నీ వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో ఆసీస్ ఘన విజయం సాధించింది. భారత్ విధించిన 162 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (41), కొన్‌స్టాప్ (22) భారత బౌలర్లపై తొలి నుంచే ఎదురుదాడికి దిగారు. దూకుడుగా ఆడుతూ లక్ష్యాన్ని తగ్గించేకు ప్రయత్నించారు. వారిద్దరూ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్, స్టీవ్ స్మిత్ ఆకట్టుకోలేకపోయారు. అయితే ట్రావిస్ హెడ్ (34), వెబ్‌స్టర్ (39) మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు. దీంతో పదేండ్ల




తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1 తేడాతో గెలుపొందింది. 2016-17 నుంచి 2022-23 మధ్య నాలుగుసార్లు భారత్ ఈ ట్రోఫీని సొంతం చేసుకున్నది. ఇప్పుడు బీజీటీ సిరీస్‌లో ఓడింది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియాకు ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఆశలు గల్లంతయ్యాయి. 2023-25 డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్‌కు ఇదే చివరి మ్యాచ్. సిరీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో 2021, 2023లో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరిన భారత్ ఈసారి అర్హత సాధించలేకపోయింది.

## ఆర్సీబీ బ్యాటర్ ఊచకోత.. ఈసారి కోహ్లీ టీమ్‌కు కప్ గ్యారెంటీ

ఆర్సీబీ జట్టు బ్యాటర్లకు పెట్టింది పేరు. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గకపోయినా ఆ టీమ్ ప్లేయర్లు బ్యాటింగ్ విధ్వంసాల్లో ఎన్నోసార్లు వార్తల్లో నిలిచారు. మరోమారు ఆ టీమ్ బ్యాటర్ ఒకరు ఊచకోతతో అందరి దృష్టి ఆకర్షించాడు. అతడే టిమ్ డేవిడ్. బిగ్‌బాష్ లీగ్‌లో సంచలనం ఇన్నింగ్స్‌తో మెరిశాడీ పించ్ హిట్టర్. ఊచకోతకు నయా డెఫినిషన్ చెబుతూ విధ్వంసక బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఫోర్లు, సిక్సులతో స్టేడియాన్ని ముంచెత్తాడు. తనకు బౌలింగ్ చేయాలంటేనే భయపడేలా చేశాడు.

అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టిమ్ డేవిడ్ రెచ్చిపోయి బ్యాటింగ్ చేశాడు. 28 బంతుల్లోనే 68 పరుగులు చేశాడు. ఇందులో 3 బౌండరీలతో పాటు 6



భారీ సిక్సులు ఉన్నాయి. 221 స్ట్రైక్ రేట్‌తో అతడి బ్యాటింగ్ సాగింది. దీన్ని బట్టే అతడు ఎంతలా చెలరేగాడో అర్థం చేసుకోవచ్చు. అతడి దెబ్బకు అడిలైడ్ సంధించిన 187 పరుగుల లక్ష్యం కూడా చిన్నబోయింది. ఈ టార్గెట్‌ను 8 బంతులు ఉండగానే హోబర్ట్ అందుకుంది. స్టన్నింగ్ నాక్‌తో అందర్నీ అలరించిన డేవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా, ఇటీవల జరిగిన ఐపీఎల్-2025 మెగా ఆక్షన్‌లో ఆర్సీబీకి అమ్ముడుబోయాడు టిమ్ డేవిడ్. అతడి ఊపు చూస్తుంటే కోహ్లీ టీమ్‌కు ఈసారి కప్ అందించేలా ఉన్నాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు.

# స్పోర్ట్స్

## ఆ ఒక్క తప్పుతో కెరీర్ నాశనం.. డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



వరుస వైఫల్యాలతో విమర్శలు మూటగట్టుకుంటున్నాడు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. ఒకే తరహా బంతులకు వికెట్ అప్పగిస్తూ అందరికీ సాఫ్ట్ టార్గెట్‌గా మారాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 9 ఇన్నింగ్స్‌ల్లో ఆఫ్ స్టంప్‌కు ఆవల వెళ్తున్న బంతుల్ని వెంటాడి ఔట్ అయ్యాడు. టెక్నిక్, ఫుట్ మూమెంట్‌లో మార్పులు చేసుకోకపోవడం, కాన్ఫిడెన్స్ దెబ్బతినడంతో అతడు భారీ స్కోర్లు బాదలేకపోతున్నాడు. దీంతో జట్టు మీద భారం పడుతోంది. టీమ్ సిరీస్ కోల్పోవడానికి బిగ్ రీజన్స్‌లో కోహ్లీ ఫెయిల్యూర్ కూడా ఒకటి. అందుకే అతడిపై ముప్పేట దాడి జరుగుతోంది. తాజాగా అతడిపై సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కింగ్ చేజేతులా కెరీర్ నాశనం చేసుకుంటున్నాడని అన్నాడు. మైండ్ రీసెట్ చేసుకోకపోవడం, ప్రతి బంతిపై ఫోకస్ చేయలేక కష్టాలు కొనితెచ్చుకుంటున్నాడని చెప్పాడు.

**అదే బలం, అదే బలహీనత!**

'విరాట్ కోహ్లీ తన మైండ్‌ను రీసెట్ చేసుకోవాలి. ఏయే తప్పులు చేస్తున్నాడో గ్రహించి సరిదిద్దుకోవాలి. ఏ బౌలర్ బౌలింగ్ చేస్తున్నాడు అనేది మర్చిపోవాలి. బ్యాటర్లకు ప్రతి బాల్ ముఖ్యమే. సింగిల్ తర్వాత మళ్లీ రీసెట్ చేసుకుంటూనే ఉండాలి. ఒక బాల్ ఆడేసి.. తర్వాతి దానికి సిద్ధమవ్వాలి. కోహ్లీకి యుద్ధం అంటే చాలా ఇష్టం. ఎవ్వరితో పోటీపడమన్నా రెడీ అయిపోతాడు. అయితే అదే అతడి బలం, అదే బలహీనతగానూ మారిపోయింది. ఆసీస్‌తో టెస్ట్ సిరీస్‌లో అతడు పలు గొడవలతో వార్తల్లోకి ఎక్కాడు. ఫామ్‌లో లేని టైమ్‌లో అనవసర ఫైట్స్‌లో తలదూర్చడం సరికాదు. అలాంటి వాటికి దూరంగా ఉండాలి. ప్రతి బాల్ మీద ఫోకస్ చేయాలి. అదే కోహ్లీ చేయలేకపోతున్నాడు. అతిగా ఇన్వాల్వ్ అవ్వడం కూడా అతడు చేస్తున్న మరో తప్పు' అని డివిలియర్స్ స్పష్టం చేశాడు.




## షాహిద్ కపూర్ 'దేవా' టీజర్ రిలీజ్

పూజ హెగ్డే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ టీజర్‌ను మీరు చూసేయండి. బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా . బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

## సినిమాలు చేయకుండా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న సామ్



సమంత ఎక్కడుంటే అక్కడ సంచలనమే. కొన్నేళ్ళ కింది వరకు సౌత్‌తో సెన్సేషన్స్ క్రియేట్ చేసిన ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో అదే పని చేస్తున్నారు. చేసింది రెండు సిరీస్‌లే అయినా.. అక్కడి టాప్ హీరోయిన్లకి సైతం చెమటలు పట్టిస్తుంది. పనిలో పనిగా తన పర్ఫార్మెన్స్ ప్లస్ గ్లామర్ షోతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు ఈ భామ.ఈ మధ్యే విడుదలైన సిటాడెల్ సిరీస్ రివ్యూస్‌తో పని లేకుండా వ్యూస్ పరంగా దూసుకుపోతుంది. దానికి మెయిన్ రీజన్ సమంత. ఈ సిరీస్‌లో ఆమె యాక్షన్ సీక్వెన్సులు ఏ రేంజ్‌లో చేసారో.. బోల్డ్ షోలోనూ రెచ్చిపోయారుమరీ ముఖ్యంగా సమంత, వరుణ్ ధావన్ లిప్ లాక్ సీన్స్‌తో సోషల్ మీడియా తగలబడింది ఆ మధ్య. దానికి తోడు యాక్షన్ సీన్స్ అదే రేంజ్‌లో హైలైట్ అయ్యాయి. సిటాడెల్ తర్వాత సమంత పేరు బాలీవుడ్‌లో మరింత మార్మోగుతుంది.ఈ సిరీస్ తర్వాత సినిమా ఆఫర్స్ వస్తున్నా.. అమ్మడి చూపు మాత్రం కేవలం వెబ్ సిరీస్‌లపైనే ఉంది. రాజ్ డిజే ప్రొడక్షన్‌లోనే రక్త్ బ్రహ్మాండ్‌లో స్యామ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటు యాక్షన్.. అటు గ్లామర్‌తో ముంబై ముత్యాన్ని గుప్పిట్లో పెట్టుకుంటున్నారు సమంత.సినిమాలు చేసినా చేయకపోయినా సమంత మాత్రం ఎప్పుడూ ట్రెండింగ్‌లోనూ ఉంటూ వస్తున్నారు. ఇప్పుడు కూడా ట్విట్టర్ అంతా స్యామ్ పేరే వినిపిస్తుంది. ఆమె ఒక్క ఫోటో పెట్టినా.. ఒక్క పోస్ట్ పెట్టినా రోజంతా ట్రెండింగ్ అవుతూనే ఉంటారు. సమంతకు ఉన్న క్రేజ్‌కు ఇది నిదర్శనం.

## హాట్ లుక్‌లో పొలిమేర నటి కామాక్షి భాస్కర్ల..

### ట్రెండింగ్‌లో స్టిల్స్

పొలిమేర ప్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల . ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది.'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.





## బాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న రష్మిక..

హీరోయిన్ రష్మికా మందన్నా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ బ్యూటీ కెరీర్ లో రానున్న తొలి హారర్ మూవీ థామా. ఈ సినిమాలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నారు. హారర్ మూవీ వంజ్య హిట్ కొట్టిన దర్శకుడు ఆదిత్యా సర్పోత్తా సినిమాకు దర్శకుడు. ఇబాలీవుడ్ నిర్మాత దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈసినిమా గతేడాది విడుదలైంది. తొలి షెడ్యూల్ ను ముంబైలో జరిపారు. సెకండ్ షెడ్యూల్ ను గతేడాది విడుదలైంది. తొలి షెడ్యూలన్ ముంబైలో జరిపారు. ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ మళ్లీ స్టార్ట్ చేస్తున్నారు.థామా చిత్రీకరణ కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు ఇన్ స్టా వేదికగా షేర్ చేశారు ఆయుష్మాన్ ఖురానా. ఇక మొన్నటి వరకు న్యూఇయర్ వేడుకలలో బిజీగా ఉన్న రష్మిక.. ఇప్పుడు ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది.మరోవైపు బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సికిందర్ సినిమాలో నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.అలాగే విక్కీ కౌశల్ తో ఛావా చిత్రంలో నటిస్తుంది. సికందర్ సినిమా ఈ ఏడాది ఈద్ కు.. ఛావా మూవీ ఫిబ్రవరిలో విడుదల కానున్నాయి. అలాగే హిందీలో రష్మిక నటించిన మూడు చిత్రాలు రిలీజ్ కానున్నాయి.

## బాలకృష్ణ 'డాకు మహారాజ్' ట్రైలర్ రిలీజ్




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌లో బాలయ్య డాకు మహరాజ్ పాత్రతో పాటు నానాజీ అనే డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ వోల్టేజీతో ఉన్న ఈ ట్రైలర్ చూస్తుంటే బాలయ్య మరో హిట్ కొట్టబోతున్నాడని తెలుస్తుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492